# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 24 జనవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8


## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



2



# రసాభాసగా.. గ్రామసభలు

**సభలను అడ్డుకున్న ప్రజలు**

**నిరాశతో వెనుదిరిగిన ప్రజలు**

**అధికారులను నిలదీసిన ప్రతిపక్షాలు**

**మణుగూరు, జనవరి 23(నినాదం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో గురువారం జరిగిన ఇందిరమ్మ ఇల్లు గ్రామసభలను ప్రజలు తీవ్ర స్థాయిలో అడ్డుకున్నారు. సభలో పాల్గొన్న అధికారులపై దూసుకొని వస్తు సభలను అడ్డుకున్నారు. సభలో అధికారులు ఏ నిర్ణయం తీసుకోకపోవడంతో నిరాశతో ప్రజలు వెనుక తిరిగి వెళ్లారు. గ్రామసభల్లో పాల్గొన్న ప్రతిపక్ష నేతలు అధికారులను నిలదీసి ప్రజలకు న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు. పినపాక మండలంలో జానంపేట కరకగూడెం మండలంలో గ్రామసభను మణుగూరు మండలంలో సమితి సింగారం జరిగిన గ్రామసభలను ప్రజలు నిర్బంధంగా ఎదుర్కొన్నారు. సభలో పాల్గొన్న అధికారులను నిలదీస్తూ అర్హత లేని వారికి ఇల్లులు ఎలా ఇచ్చారు, అలాగే రైతుబంధు ఎలా ఇస్తున్నారు, అర్హత లేని వారికి తెల్ల రేషన్ కార్డులు ఇస్తున్నట్లు ప్రకటించడం ఏమిటని అధికారులను నిలదీశారు. అధికారులు చెప్పిన సమాధానానికి ప్రజలు సంతృప్తి చెందకపోవడంతో అధికారుల మీదకి ప్రజలు మూ కుమ్మిడిగా దూసుకొచ్చారు. రంగంలో దిగిన పోలీసులు ప్రజలను అదుపు చేయడంలో నానా అవస్థలు పడాల్సి వచ్చింది. ప్రకటించిన లిస్టులో మా పేర్లు లేవని అర్హత లేని వాళ్ళ పేర్లను లిస్టులో చేర్చి ప్రకటించడం ఏమిటని సభను అడ్డుకున్నారు. లిస్టులో పేర్లు లేని వాళ్ళు అప్లికేషన్లు పెట్టుకోవచ్చని అధికారులు ప్రకటించిన ప్రజలు వినిపించుకోకుండా ఆందోళనకు దిగారు. సాయంత్రం లోగా లిస్టులో ఉన్న వాళ్ల పేర్లు గ్రామ పంచాయతీ ఆఫీస్ లో వేస్తామని లిస్టులో లేనివారి పేర్లు మరల అప్లికేషన్ పెట్టుకోవాలని అధికారులు సూచించారు. దీంతో సభలో ఉన్న ప్రతిపక్ష పార్టీ నాయకులు అధికారులు నిలదీస్తూ ఇది ప్రజల గ్రామసభ లేక కాంగ్రెస్ పార్టీ సమావేశం అంటూ అధికారులను ప్రతిపక్ష పార్టీలు నిలదీశాయి. ప్రజలకు న్యాయం చేసే దిశగా గ్రామసభ నిర్వహించే సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్యానర్లు కట్టడం ఏంటని? అధికారులు పక్కన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు కూర్చోవడం మిగతా2లో

### గిరిజన గ్రామాల్లో కళాజాత బృందంతో

# వ్యాధులపై అవగాహన



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 23(నినాదం న్యూస్) :** కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీతారాం ఆదేశానుసారం గిరిజన గ్రామాల్లో కళాజాత బృందాల వారిచే పాటలు, నాటకాల ద్వారా అన్ని జాతీయ ప్రోగ్రాంలు మాతా శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలు,మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా, ఫైలేరియా,ఎన్ సి డి, సీకిల్ సెల్,తలసేమియా,క్షయ, కుష్టు,ఎయిడ్స్, ఫైలేరియా, వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత,కుటుంబ నియంత్రణ, కిశోర బాలికల పౌష్టిక ఆహారం, బాల్య వివాహాలను అరికట్టడానికి గురించి కెరమెరి పి హెచ్ సి చిత్త గూడ గ్రామాలలో కళాజాత బృందాల వారిచే అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వాసుదేవ్ డెమో, కిరమేరి పి.హెచ్.సి సిబ్బంది, కళాజాత బృందం తో పాటు తదితరులు పాల్గొన్నారు.



### ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక

# పారదర్శకంగా జరుగుతుంది

**ఎమ్మెల్సీ కోదండరాం**

**భీమదేవరపల్లి, జనవరి 23 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ధర్మారంలో ఇటీవల మరణించిన ఉద్యమకారుడు చెప్యాల ప్రభాకర్ సంతాప సభలో ఎమ్మెల్సీ కోదండరాం మిగతా2లో

# యువతకు నారా లోకేష్ ఆదర్శం

**డాక్టర్ పాగాకు జైరాంచందర్**

**మల్కాజిగిరిలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి23(నినాదం న్యూస్):** తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ఐటీ మంత్రి నారా లోకేష్ 42వ జన్మదినం సందర్భంగా మల్కాజిగిరి మిగతా2లో





## రసాభాసగా గ్రామసభలు

**(మొదటిపేజీ తరువాయి..)**
ఏమిటని ప్రతిపక్ష పార్టీ లు అధికారులను నిలదీశారు. దీంతో గంటసేపు వరకు సభా కార్యక్రమాలు నిలిచిపోయాయి. నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన గ్రామసభల్లో ప్రజలు అసంతృప్తితో అధికారులపై నిరసన తెలియజేస్తూ కేకలు వేశారు. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన గ్రామసభలు రసభసగా ముగిశాయి తప్ప ప్రజల సమస్యలు పరిష్కారమే దిశగా కనబడటం లేదని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. ఏకపక్షంగా అధికార పార్టీ నాయకులు ఇచ్చిన పేర్లను లిస్టులో పెడుతూ నిరుపేదల పేర్లు లేకుండా చేయడం ఏంటని ప్రతిపక్ష పార్టీలు అయిన టిడిపి సిపిఎం టిఆర్ఎస్ పార్టీలు నాయకులు అధికారులను నిలదీశారు. ప్రజల ఆందోళన మధ్య అధికారులు ఏ నిర్ణయం తీసుకోకుండా సాయంత్రానికి వాయిదా వేస్తూ పేర్లు లేని లబ్ధిదారులంతా మళ్ళీ అప్లికేషన్లు ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక పారదర్శకంగా జరుగుతుంది

**(మొదటిపేజీ తరువాయి..)**
హాజరయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ పథకాల అమలులో ఆటంకాలు తలెత్తుతున్నాయన్నారు. ఈ పరిస్థితిలో రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి స్కీంలు అమలు చేయడం గొప్ప విషయం అన్నారు. సుమారు 27లక్షల ఇండ్లు అవసరం ఉందని, అది వెంటనే సాధ్యం కాదన్నారు. పారదర్శకంగా ఇండ్లు ఇచ్చే కార్యక్రమం జరుగుతుందన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి





**చేవెళ్ల, జనవరి 23(నినాదం న్యూస్):** చేవెళ్ల మండలకేంద్రంలో ఉన్న శ్రీ చైతన్య డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సీ శేఖర్, డైరెక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శేఖర్ మాట్లాడుతూ. క్రీడలు మానసికోల్లాసానికి, శరీర దారుఢ్యానికి దోహదపడతాయ న్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించాలని తెలిపారు. క్రమశిక్షణతో చదువుకుంటే విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను సులువుగా ఛేదించవచ్చున్నారు. అనంతరం కళాశాల కళాశాల డైరెక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. క్రీడా పోటీలు నాలుగురోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మనోహర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువతకు నారా లోకేష్ ఆదర్శం





**(మొదటిపేజీ తరువాయి..)**
సఫిల్ గూడ ఎన్టీఆర్ విగ్రహం వద్ద చింతల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పొగాకు జైరాం చందర్ ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహానేత. ఆయన ఆశయాలను నారా లోకేష్ నేటి తరానికి అందిస్తూ, అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళు _న్నారని అభిప్రాయపడ్డారు. అనంతరం, డాక్టర్ పొగాకు జైరాం చందర్ కేక్ కట్ చేసి, నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడంతో పాటు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పొగాకు జైరాం చందర్ మాట్లాడుతూ నారా లోకేష్ యువతకు ఆదర్శంగా నిలుస్తూ అభివృద్ధి ఐటీ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను కొత్త శిఖరాలకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఆయన నాయకత్వం కేవలం రాష్ట్రానికి మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా తెలుగు ప్రజలకు గర్వకారణంగా మారింది. యువతకు ఉద్యోగ అవకాశాలను పెంచేందుకు ఆయన చేపడుతున్న చర్యలు అభినందనీయమైనవని అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మల్కాజిగిరి పార్లమెంటరీ అధ్యక్షులు కందికంటి అశోక్ కుమార్ గౌడ్, బత్తిని నరసింహ గౌడ్, ప్రణయ చంద్ర పలకల, పితాని సత్యనారాయణ, శివానంద్, హరి, వెంకటేష్, టీజీకే మూర్తి, రాంబాబు, రాములు యాదవ్, సాంబమూర్తి గౌడ్, సతీష్, నిర్మల గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



**మహేశ్వరం, జనవరి 23( నినాదం న్యూస్)**
బకాయి పడ్డ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, గత మూడున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రైవేటు, డిగ్రీ, జూనియర్ కళాశాలకు సంబంధించి ప్రభుత్వం నుండి రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ లను విడుదల చేయాలని రాష్ట్ర ప్రైవేటు కళాశాల యజమాన్యం సంఘం( స్టేట్ బాడీ) గురువారం కల్వకుర్తి లో నిరసన కార్యక్రమం నిర్ణయం మేరకు స్థానిక శ్రీ కృష్ణవేణి వై.ఆర్.ఎం డిగ్రీ జూనియర్ కళాశాలలు మరియు న్యూ ఎరా జూనియర్ కళాశాలల యజమాన్యుల బృందం అధ్యాపకులు మరియు విద్యార్థులు కల్వకుర్తి పట్టణలో కళాశాలల యాజమాన్యాలు ఆర్డివో, తహసిల్దార్ కార్యాలయం అధికారులకు ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేశారు. మూడు సంవత్సరాలుగా బకాయి పడ్డ ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులను విడుదల చెయ్యకపోతే కాలేజీల నిర్వహణ తమకు సాధ్యం కాదని కళాశాలల యాజమాన్యాలు పేర్కొన్నాయి. వేల మంది విద్యార్థులకు ఉచితంగా చదువు చెప్పినా తమకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చెయ్యకుండా ప్రభుత్వం జాప్యం చేయడం అన్యాయమని అన్నారు. గత సంవత్సర కాలం నుంచి సిబ్బందికి జీతభత్యాలు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. భవనాల అద్దెలు కూడా చెల్లించలేకపోతున్నామని తెలిపారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని తహసిల్దార్ కు విన్నవించారు. దీనికి స్పందనగా ఆయా అధికారులు ప్రభుత్వం ప్రతినిధులుగా ప్రభుత్వానికి తెలియజేస్తామని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో యజమాన్య బృందం జి. ప్రవీణ్, సాంబయ్య గౌడ్, సత్యం, అనంత రాములు, చంద్రమౌళి, రవి ప్రకాష్, హాజీ పాషా, రమేష్ గౌడ్, సత్యనారాయణ, ప్రభాకర్ గౌడ్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులను నిలదీసిన రవినాయక్



**మహేశ్వరం, జనవరి 23 (నినాదం న్యూస్)**
తుక్కుగూడ మున్సిపాలిటీ తుక్కుగూడ టౌన్ 10వ వార్డులో గురువారం జరిగిన ప్రజా పాలన వార్డు సభకు ముఖ్యఅతిథిగా హాజరైన కౌన్సిలర్ రవి నాయక్ ప్రజా పాలనలో అప్లై చేసుకున్న ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు రైతుబంధు ఎవరెవరికి వచ్చాయో ఎంతమంది అప్లై చేసుకున్నారు. ఎంతమందికి వచ్చాయో అందరి పేర్లని పరిశీలించి ప్రజా పాలన ప్రోగ్రాంలో రాపించిన అర్హులు అందరి పేర్లు రాకుండా కేవలం 25 శాతం పేర్లే రావడం దాంట్లో 10% కాంగ్రెస్ నాయకుల పేర్లే రావడం ఆ నాయకులకే కమిటీలో నంబర్ గా పెట్టడం దిక్కుమాలిన పరిణామాలని ఇది కాంగ్రెస్ పార్టీకి చెందుతుందని తెలియజేశారు. గత ప్రభుత్వం ప్రజలందరి కోసం పనిచేస్తే ఈ దిక్కుమాలిన కాంగ్రెస్ ప్రభుత్వం తన సొంత పార్టీ లీడర్ల కోసమే పనిచేస్తుందని, స్పెషల్ అధికారులుగా వచ్చిన అధికారులకు కౌన్సిలర్ రవి నాయక్ నిలదీయగా ప్రభుత్వం నిర్వహించే ఇలాంటి కార్యక్రమంలో బీసీ, ఎస్టీ, ఎస్సీ జనరల్ క్యాటగిరి నుండి ఒక్కొక్కరిగా ప్రజలకు ఈ కమిటీలో నంబర్ గా పెట్టాలి కానీ మీరు కాంగ్రెస్ పార్టీ లీడర్లకు ఎలా ఈ కమిటీలలో నంబర్లుగా పెడతారు అని కౌన్సిలర్ రవి నాయక్ నిలదీయగా ఇది పైనుంచి వచ్చిన పేర్లు మాకు తెలియదు అని అధికారులు చెప్పడంతో ఈ ప్రభుత్వం తన సొంత లీడర్ల కోసం తప్ప ప్రజల కోసం పనిచేస్తలేదని అర్థమవుతుంది అధికారులు దీంట్లో ఉన్న లీడర్ల పేర్లు తొలగించి మిగిలిన సామాన్య మధ్యతరగతి బీద కుటుంబాల పేర్లని ఎక్కియాలని లేకుంటే ప్రజల తరపున మేము ఈ ప్రభుత్వంతో పోరాడడానికి సిద్ధంగా ఉంటామని రాబోయే రోజుల్లో ప్రజాసేత్రంలో కాంగ్రెస్ పార్టీకి ఎక్కడికక్కడ నిలదీస్తామని ఒక్క మున్సిపల్ 10వ వార్డ్ లోనే కేవలం96 మంది పేర్లు ఇచ్చి మిగిలిన సుమారు 600 పేర్లని ఇవ్వకపోవడం అలా అయితే టోటల్ తుక్కుగూడ మున్సిపాలిటీలో ఎన్ని పేర్లని ప్రకటించకుండా మూలకు పెట్టారు అర్థమవుతుందని అదేవిధంగా మంకల్ రెవెన్యూలో రైతుబంధు తీసుకుంటున్న 600 నుంచి 700 ఎకరాలకు రైతుబంధు రాకుండా తొలగించడం జరిగింది ప్రజలు కాంగ్రెస్ పార్టీ పైకి తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని కౌన్సిలర్ రవి నాయక్ అభిప్రాయపడ్డారు.

# జననం తప్ప మరణంలేని మహావీరుడు సుభాష్ చంద్రబోస్

**పెద్దపల్లి, జనవరి23(నినాదం న్యూస్):** సాయుధ పోరాటాలవల్లే దేశానికి స్వాతంత్ర్యం లభిస్తుందని భావించి అజాద్ హిందుఫౌజ్ సంస్థను నెలకొల్పి అప్పటి యువకుల్లో దేశభక్తిని రగిలించిన భరతమాత ముద్దుబిడ్డ సుభాష్ చంద్రబోస్ మరణంలేని మహావీరుడని,నోబెల్ పాఠశాల ప్రిన్సిపల్ ఎర్రోజు ప్రణీత అన్నారు. గురువారం పెద్దకల్వలలోని పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ 128వ జయంతిని పురస్కరించుకొని, ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణీత మాట్లాడుతూ, మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి. మీకు నేను దేశాన్ని ఇస్తాను అంటూ నిద్రావస్థలో ఉన్న భరతజాతిని బ్రిటీష్ సేనలను ఎదురించేలా ఉసిగొల్పిన ధీశాలి చంద్రబోస్ అని కొనియాడారు. ఆయన చూపిన ఉద్యమ మారాగం బ్రిటీష్ రాజుల్లో వణుకు




పుట్టించిందని, ఆయన తెగువ దేశానికి స్వాత్రంత్ర్యం రావడానికి దోహదపడిందని వివరించారు. దేశంకోసం అనేకమంది దేశభక్తులు తమ ప్రాణాలకు తృణప్రాయంగా వదిలారని, వారి త్యాగాల ఫలితంగా సిద్దించిన స్వాతత్ర్యాన్ని ఉగ్రవాదుల నుండి, జాతి వ్యతిరేకుల నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ విద్యార్థిపై ఉందని ప్రణీత అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీబాయి, భగత్ సింగ్, స్వామీ వివేకానంద, గాంధీ, నెహ్రూ తదితరుల వేశధారణలతో అలరించారు. భారతదేశం ఆకారంలో విద్యార్థులు రూపొందించిన మానవహారం చూపరులను ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు షబానా, సంపత్, మీనుగు రమ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**మంథని జనవరి 23 (నినాదం న్యూస్):** అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందుతాయని ముత్తారం తహసిల్దార్ సుమన్ అన్నారు. మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో గురువారం జరిగిన ప్రజా పాలన గ్రామ సభ కు తహసీల్దార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన గ్రామసభల్లో చదివిన జాబితాల్లో వివిధ పథకాల కింద పేర్లు రాని అర్హులు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అధికారులు దరఖాస్తులపై తక్షణమే విచారణ జరిపి వారిని ఎంపిక చేయడం జరుగుతుందని స్పష్టం




చేశారు. దరఖాస్తుదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దశల వారిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు. ఈ విషయంలో ఎలాంటి అవినీతికి, అనుమానాలకు తావు లేకుండా ప్రక్రియ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ అంజలి, కరోబర్ సతీష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకే అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**సుల్తానాబాద్, జనవరి 23 (నినాదం న్యూస్):** అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకే అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రె డ్డి ప్రజా ప్రభుత్వం లో ప్రజా పాలన గ్రామసభలు ఏర్పాటు చేస్తున్నామని పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం సుల్తానాబాద్ మం డలం కొదురుపాక, దేవునిపల్లి గ్రామాలలో నిర్వ హించిన ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి కి ప్రభుత్వ




సంక్షేమ పథకాలు అందుతాయని హా మీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అ మలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరో సా పథకాలకు లబ్ధిదారుల ఎంపిక క్షేత్రస్థాయిలో నిర్వహించినట్లు తెలిపారు. గ్రామసభలో ప్రకటిం చే జాబితాలో పేర్లురానిచో ఆందోళన చెందవద్దని, దరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తిస్తామని హామీ ఇచ్చారు. రేషన్ కార్డుల జారీ,ఇందిరమ్మ ఆ త్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలు నిరంతర ప్రక్రియ అని అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ ఎంపీ ఓ,గ్రామల సెక్రటరీలు గ్రామస్పెషల్ ఆఫీసర్, అ గ్రికల్చర్ ఆఫీసర్ మాజీ సర్పంచులు మాజీ ఎం పీటీసీలు ఎంపీటీసీ కాంగ్రెస్ కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

### వాసవీ క్లబ్ గోదావరిఖని

# పీఆర్ఓగా అనంతుల రాజు

**8ఇంక్లైన్ కాలనీ, జనవరి 23, నినాదం న్యూస్.** గోదావరిఖని వాసవి క్లబ్ పిఆర్ఓగా అనంతుల రాజు ను నియమించినట్లు వి సి ఐ ఇంటర్నేషనల్ కోఆర్డి నేటర్ అల్లంకి లచ్చయ్య పేర్కొన్నారు. 2025 సంవత్సర మునకు గాను 8 ఇంక్లైన్ కాలనీకి చెందిన అనంతుల రాజు ను నియమించినట్లు ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన



అల్లంకి లచ్చయ్యకు వాసవి క్లబ్ గోదావరిఖని అధ్యక్షులు గుండా రమేష్, జనరల్ సెక్రెటరీ మోద్దే శ్రీనివాస్, కోశాధికారి కేశెట్టి శ్రీరాము లుకు రాజు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఉంచిన బాధ్యతను వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతగా నిర్వహిస్తానని రాజు పేర్కొన్నారు.

### స్ఫూర్తి మానసిక

# పాఠశాలలో జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి రూరల్, జనవరి 23(నినాదం న్యూస్):** పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామానికి చెందిన నర్ర రాము లక్ష్మన్ అనే యువకులు కవలలు. రాము కొద్ది నెలలక్రితం ఆత్మహత్య చేసుకుని మరణించాడు. గురువారం ఇరువురి పుట్టినరోజు కావడంతో స్ఫూర్తి మానసిక దివ్యాం గుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి లక్ష్మన్ వేడుకలు నిర్వహించాడు. అనంతరం అందరికి భోజన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని నర్సింగ్,కొండ రేవంత్,బత్తుల శ్రీశైలం,బోడకుంటి రవీందర్,నర్రా శివగణేష్,ఇటికాల అనిల్,తదితరులు పాల్గొన్నారు.

### నాడు క్రీడా ప్రాంగణం..

# నేడు ఓవర్ హెడ్ ట్యాంకు




**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 23, (నినాదం న్యూస్):** ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి యువతలో దాగున్న క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీయడానికి గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను ప్రారంభించింది. అందులో భాగంగా నస్పూర్ మున్సిపాలిటీలోని 1వ వార్డులో 2022 జూన్ 2న క్రీడా ప్రాంగణంను ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి ఘనంగా ప్రారంభించారు. మైదానంలో వసతులు, వ్యాయమ పరికరాలు కల్పించడంలో అప్పటి అధికారులు విఫలమయ్యారు. స్థానికులు కొత్త ప్రభుత్వం రావడంతో మైదానంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తారని ఆశగా ఎదురుచూశారు. క్రీడా ప్రాంగణం మైదానంలోనే అమృత్-2 పథకంలో భాగంగా ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మిస్తున్నారు. దీంతో తాగు నీటి సమస్య తీరనున్నప్పటికీ సంతోషంగా ఉన్నప్పటికీ క్రీడ మైదానం దూరం కావడంతో ప్రజల్లో నిరుత్సాహం నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అధికారులు చెప్తున్నారు. మైదానంను మరోచోట ఏర్పాటు చేయాలని స్థానికుల కోరుతున్నారు.



# మరణం లేని మహావీరుడు

# నేతాజీ సుభాష్ చంద్రబోస్

### -సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్‌కుమార్

### -ఐపీఎస్ పాఠశాల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ



**సుల్తానాబాద్,జనవరి 23 (నినాదం న్యూస్) :** స్వాతంత్ర పోరాటంలో మరణంలేని మహావీరు డు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ఎస్సై శ్రావణ్ కుమార్ కొనియాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి పురస్కరించుకొని సుల్తానాబాద్ మండల కేంద్రంలోఇండియన్ పబ్లిక్ స్కూల్ యజ మాన్యం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన ర్యాలీకి ముఖ్యఅతిథిగా ఎస్సై శ్రావణ్ కుమార్ హా జరయ్యార. ఈ సందర్భంగా ఎస్సై శ్రావణ్ కుమార్, ఐపీఎస్ అధినేతలు మాటేటి కృష్ణప్రియ, సంజీవ్ కుమార్ మాట్లాడుతూ నేతాజీ జీవితం యువత కు స్ఫూర్తి దాయకం అని చెప్పారు. దేశ ప్రజల గుం డెల్లో సుస్థిరస్థానం పొందిన మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు. అన్యాయాన్ని,అవినీతిని ప్రశ్నించే నైజాన్ని విద్యార్థులు పెంపొందించు కోవాలని పి లుపు నిచ్చారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశ య సాధనకై ప్రతి విద్యార్థి కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయ బృందం,వ్యాయామ ఉపాధ్యాయులు ,వి ద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మాట ఇస్తున్నాం... ప్రతి అర్హుడికి సంక్షేమ పథకం

- జనవరి 26 నుంచి రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ
- గత ప్రభుత్వం లాగా ఎన్నికల స్టంట్ ముందు పథకాలు ప్రవేశ పెట్టడంలే..
- కావాలని బిఆర్ఎస్ ప్రజలను ఆందోళనకు గురిచేస్తుంది
- గ్రామాలలో ప్రజలను రెచ్చగొట్టే ధోరణి మానుకోవాలి
- కరువాల్చి వాత పెట్టిన బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి రాలేదు
- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**కోదాడ,జనవరి 23 (నినాదం న్యూస్):** గత ప్రభుత్వం బిఆర్ఎస్ మాదిరిగా ఎన్నికలు ఉంటేనే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను మభ్య పెట్టె ప్రయత్నం చేయడం లేదని... నిజాయితీగా చెప్పిన సమయం ప్రకారం ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేసి మా కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని, నిజాయితీని చాటుకుంటుందని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వారు ఇరువురు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా ఏపూరి తిరుపతమ్మ, వైస్ చైర్మన్ గా షేక్ బషీర్, నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా రైతుల సంక్షేమానికి కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ..రాష్ట్రంలోనే చివరి లబ్ధిదారుడి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు.. మహిళలకు, రైతులకు, రైతు కూలీలకు, నిరుద్యోగులకు, పేదలకు ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం స్వతంత్ర భారతదేశంలో చేయలేదన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి సుమారు 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని, గత 10 సంవత్సరాల కాలంలో ఎప్పుడు ఈ స్థాయిలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, కేవలం 40 వేల కార్డులు మాత్రం అందించారన్నారు. జనవరి 26 నా ప్రారంభించి రాష్ట్రంలో అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డు వచ్చే వరకు ప్రక్రియ కొనసాగుతుందని, రాజకీయాలకు అతీతంగా రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తు చేసిన, మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసినా, గ్రామ సభలలో దరఖాస్తు ఇచ్చిన విచారించి అర్హత మేరకు కార్డులు మంజూరు చేస్తామన్నారు. గ్రామ సభలో ప్రకటించే ప్రాథమిక జాబితాలో పేరు లేని పక్షంలో దరఖాస్తు సమర్పిస్తే అర్హతను పరిశీలించి రేషన్ కార్డు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలు మండల కేంద్రాలు మున్సిపాలిటీలలో ఉన్న ప్రజాపాలన కేంద్రాలలో కూడా దరఖాస్తులు ఇవ్వాలన్నారు. రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు ప్రస్తుతం దొడ్డు బియ్యం సరఫరా అవుతున్నాయని, వీటిని చాలా మంది తినడం లేదని, నూతన రేషన్ కార్డుల జారీ తరువాత ప్రతి ఒక్కరికి 6 కిలోల నాణ్యమైన సన్న బియ్యం రేషన్ కార్డుల ద్వారా సరఫరా చేస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఉన్న సమయంలో సాచురేషన్ పద్ధతిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మించామని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మరోసారి ఇందిరమ్మ ఇండ్లు పథకం ప్రారంభిస్తున్నామని అన్నారు. . సొంత జాగా ఉండి ఇండ్లు లేని వారికి రూ. 5 లక్షలు అందిస్తున్నామని, ఎస్సీ ఎస్టీ లబ్దిదారులకు ఇంటి నిర్మాణానికి రూ.6 లక్షలు అందజేస్తామన్నారు. .

**రాష్ట్రంలో బిఆర్ఎస్ పదేళ్ల విధ్వంసం..**

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల...**

బీఆర్ఎస్ పదేళ్ల విధ్వంస పాలనకు గురైన రాష్ట్రాన్ని ఆదుకునేందుకు ప్రయత్నిస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అందుకే తెలంగాణ రైతాంగాన్ని ఆదుకునేందుకు రుణమాఫీ చేసినట్లు చెప్పుకొచ్చారు.అన్నదాతలకు మేలు చేస్తుంటే నల్లగొండలో రైతు దీక్ష చేస్తున్నారంటూ మంత్రి తుమ్మల నిప్పులు చెరిగారు. నల్లగొండ రైతు దీక్ష చేయాలని భావిస్తున్న బీఆర్ఎస్ నేతలు పదేళ్లపాటు అధికారంలో ఉండి రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేదని మంత్రి నిలదీశారు. జనవరి 26 నుంచి అన్నదాతలకు రైతు భరోసా ఇవ్వనున్నట్లు మంత్రి తుమ్మల మరోసారి గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డును తాకట్టుపెట్టి కొంతమంది రైతులకు రైతు బంధు వేశారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో దొడ్డు బియ్యం మాఫియా ఉందని, అందుకే ప్రజలకు సన్నబియ్యం అందిస్తున్నట్లు చెప్పారు. దావోస్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రాష్ట్రానికి రూ.లక్ష కోట్ల పెట్టుబడులు తీసుకువస్తారని మంత్రి తుమ్మల ధీమా వ్యక్తం చేశారు.రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో మంత్రులుగా తమ జోక్యం ఉండదని, న్యాయంగా అర్హులైన వారందరికీ మంజూరు చేస్తామని చెప్పారు. అధికారులు ప్రజాపాలన సభల్లో ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హులను గుర్తిస్తారని మంత్రి తెలిపారు. అనంతరం కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి... నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన వ్యవసాయ కమిటీ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల,వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేంద్ర శర్మ, మార్కెటింగ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే, బాలు నాయక్




**చింతపల్లి, జనవరి 23(నినాదం న్యూస్)** ప్రజా సంక్షేమ ధ్యేయంగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండల పరిధిలోని వింజమూరు, కుర్మేడు గ్రామాలలో గురువారం నిర్వహించిన గ్రామ సభలలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలు కార్యక్రమాల అమలుపై గ్రామస్థులతో చర్చించి, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని,రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు.మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఆత్మీయ భరోసా పథకం ద్వారా వారికి ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలియజేశారు.అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియను వేగవంతం చేస్తామని చెప్పారు.అనంతరం వింజమూరు గ్రామానికి చెందిన యాచారం హన్మంతు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని , కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, తాసిల్దార్ రామకాంత్ శర్మ ,ఎంపీడీవో సుజాత,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ ఎం పి పి. కొండూరు భవాని పవన్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,మాజీ జడ్పీటీసీ మాస మంజుల భాస్కర్ ,హరి నాయక్,మాజీ వైస్ ఎంపీపీ యాది గౌడ్, సర్పంచ్ శత్రుఘ్న రాజు, మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం,మాజీ సర్పంచ్యాదగిరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, ఆర్. ఎన్ ప్రసాద్,నర్సి రెడ్డి,రమేష్ ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు...

**కోదాడ,జనవరి 23 (నినాదం న్యూస్):** వివిధ చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగను కోదాడ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. పట్టణ సీఐ రాము తెలిపిన వివరాల ప్రకారం... మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని దార్ జిల్లా బద్వేల్ గ్రామానికి చెందిన నావెల్ సింగ్ అనే అతను ఈనెల 23వ తారీఖున కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతూ ఉన్న నేపథ్యంలో సిబ్బందితో కలిసి అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా తాను సుమారు నెల రోజుల వ్యవధిలో కోదాడ టౌన్, తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని ఏలూరు రూరల్, బొమ్మూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పలు దొంగతనాలు చేసినట్లుగా ఒప్పుకున్నారని పేర్కొన్నారు. ఇటు నిందితుడు కోదాడ పట్టణ పరిధిలో గోల్డెన్ సిటీ వెంచర్ నందు ఒక ఇంట్లో 20వేల రూపాయలు దొంగలించాడని ఇట్టి కేసు తాలూకు నగదు 1770 రూపాయలు అతడు వద్ద నుండి స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు గోదావరి జిల్లాలకు సంబంధించి కేసులలో అతని వద్ద నుండి సుమారు 13 తులాల బంగారు ఆభరణాలు ఒక కిలో వెండి వస్తువులు 10 రిస్ట్ వాచ్లను స్వాధీనం చేసుకుని జుడిషియల్ కస్టడీకి తరలించినట్లుగా తెలిపారు .ఇట్టి నిందితుడుపై మధ్యప్రదేశ్ రాష్ట్రం నందు సుమారు 10 దొంగతనం కేసులు ఒక రేప్ కేసు నమోదు అయినట్లుగా తెలిపారు. ఈ కేసులలో పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చినట్లుగా సీఐ తెలిపారు. నిందితుడి అరెస్టులో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై రంజిత్ రెడ్డి ఐడి పార్టీ సిబ్బంది బాల్లు శ్రీనివాస్, సతీష్ నాయుడు ఎల్లారెడ్డి లను సిఐ అభినందించారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**-విధులకు గైర్హాజరైన వైద్యులు, సిబ్బందికి షోకాజ్ నోటీసులు**



**చౌటుప్పల్, జనవరి22 (నినాదం న్యూస్):** ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్స్, సిబ్బంది యొక్క అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, ఎంతమంది సిబ్బంది విధులకు హాజరయ్యారని,ఎంత మంది సిబ్బంది గైర్హాజరయ్యారని ఆరా తీశారు. విధులకు గైర్హాజరైన జనరల్ సర్జన్ డాక్టర్ వివేక్, నాచురోపతి డాక్టర్ గీత, కాంపౌండర్ అశ్విని, మెర్సీ కాంపౌండర్లకు షోకాజ్ నోటీసు లు జారీ చేశారు.సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. హాస్పిటల్కి వచ్చిన రోగులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలన్నారు.హాస్పిటల్లో ఉన్న ల్యాబ్ ను పరిశీలించారు.ఓ.పి రిజిస్టర్ను పరిశీలించి , ప్రతి రోజు ఎంతమంది పేషెంట్లు ఆస్పత్రికి వస్తున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫార్మాసిస్ట్ ను మందుల స్టాక్ గురించి అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత లేకుండా చూడాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు . హాస్పటల్కు వచ్చిన పేషెంట్లను టెస్టుల కోసం ప్రైవేట్ ల్యాబ్లకు పంపిస్తే చర్యలు తప్పవని అన్నారు. లేబర్ రూమ్ ను పరిశీలించారు.ప్రైవేట్ ఆసుపత్రిలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని ఆరా తీశారు, ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు .హాస్పటల్ ఆసుపత్రిలో వైద్యులు,సిబ్బంది సమయపాలన పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రిలో ఉన్నవార్డులను కలెక్టర్ పరిశీలించారు.హాస్పటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు అందించాలని ఆసుపత్రి నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు. నేచురోపతి విధులకు డాక్టర్ హాజరు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణంలో ఉన్న కొత్త హాస్పటల్ భవనం పనులను పరిశీలించారు. నూతన భవనం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన

## తెలంగాణలో డ్రైపోర్టు నిర్మించి మచిలీపట్నం అనుసంధానం చేయాలని నిర్ణయం



**హైదరాబాద్:**తెలంగాణకు భారీగా పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా దావోస్ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం, అధికారుల బృందం.. అక్కడి పారిశ్రామిక వేత్తలను ఆకర్షించే పనిలో పడిరది. ఈ క్రమంలోనే దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం, సీఐఐ, హీరో మోటార్ కార్ప్ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ క్రమంలోనే రవాణా రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు బిజినెస్‌మెన్‌లు ముందుకు రావాలని కోరారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో అభివృద్ధి చేయాలనే తమ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇప్పటికే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌ను.. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, పర్యావరణ అనుకూల నగరంగా మార్చేందుకు అందరు కలిసి కృషి చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో డ్రైపోర్టును నిర్మిస్తామని దావోస్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ డ్రైపోర్టు నిర్మాణంతో తెలంగాణను వేర్‌హౌజ్ హబ్‌గా తీర్చిదిద్దుతామని వెల్లడిరచారు. తెలంగాణకు తీరప్రాంతం లేని లోటును పూడ్చేందుకు.. కొత్తగా డ్రై పోర్టును నిర్మించి.. సమీపంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం పోర్టుకు ప్రత్యేకంగా రోడ్డు, రైలు మార్గాలతో దాన్ని అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టులో ఊరట

## రైతు మహా ధర్నాకు అనుమతి

హైదరాబాద్ :తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల వేళ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. బీఆర్ఎస్ పార్టీ భారీ రైతు మహా ధర్నా నిర్వహించేందుకు సిద్ధం కాగా.. పోలీసులు షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈనెల 21వ తేదీన నల్గొండ జిల్లా కేంద్రంలో ఈ రైతు మహా ధర్నాను నిర్వహించాలని.. ముందుగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధం కాగా.. అందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో బీఆర్ఎస్ వర్గాలు తెలంగాణ హైకోర్టుకు ఎక్కారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఈనెల 28వ తేదీన రైతు మహా ధర్నా నిర్వహించుకునేందుకు బీఆర్ఎస్‌కు అనుమతులు ఇచ్చింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ వర్గాలు సంతోషంలో ఉన్నాయి. ఈనెల 28వ తేదీన నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో రైతు ధర్నా నిర్వహించుకునేందుకు బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రైతు మహా ధర్నా నిర్వహించుకోవచ్చని హైకోర్టు తేల్చి చెప్పింది. ఇక బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే ఈ రైతు మహా ధర్నాకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఇతర నాయకులు హాజరు కానున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా.. కాంగ్రెస్ పార్టీ.. రాష్ట్రంలోని రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే మొదట.. ఈనెల 21వ తేదీన ఈ రైతు మహాధర్నా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినా.. అందుకు పోలీసులు అనుమతించలేదు. అయితే జిల్లాల్లో ప్రస్తుతం గ్రామ సభలు, సంక్రాంతి రద్దీ కారణంగా బందోబస్తు ఇవ్వలేమంటూ నల్గొండ జిల్లా పోలీసులు ఈ రైతు మహా ధర్నాకు అనుమతి నిరాకరించారు. దీంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నాయకులు.. ఈ రైతు మహా ధర్నా అనుమతి కోసం హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు.. బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు అనుమతిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

# ఇంటికలను దెబ్బతీస్తున్న ప్రభుత్వాలు

## జిఎస్టీ, రిజిస్ట్రేషన్ ఛార్జీల మోతతో కుదేలు - ధరల ప్రభావంతో అమాంతంగా పెరుగుదల



**హైదరాబాద్:**ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఊరూవాడా ప్రచారం జోరుగా సాగుతోంది. ఏడాద్కెనా దీనికి సంబంధించి పక్కా కార్యాచరణ జరగేలదు. గ్రామాల్లోమాత్రం కాంగ్రెస్ నేతలు ఊదరగొడుతున్నారు. పేదలు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఇలా ఎంతమందికి ఇందరమ్మ ఇళ్లు కట్టిస్తారు. మిగతా పేదవారి పరిస్తితి ఏంటన్నది పాలకులు ఆలోచించడం లేదు. ప్రజలపై రకరకాల పన్నులతో పీల్చి పిప్పి చేస్తున్నారు. ఒకప్పుడు మధ్యతరగతి వారు సునాయాసంగా ఓ ఫ్లాట్ కొనుక్కో గలిగేవారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్టేష్రన్‌కు ఓ పది నుంచి 12 లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. తెలంగాణలో రుణం తీసుకుంటే..అదనంగా ప్రభుత్వానికి మరో 50వేలు అప్పనంగా చెల్లించాల్సి వస్తోంది. గత కెసిఆర్ ప్రభుత్వం పెట్టిన భిక్ష ఇది. ఇలాంటి అడ్డగోలు విధానాలను ప్రభుత్వాలు సవిరీక్షించాలి. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం అన్న పదాలు వినడానికి బాగానే ఉంటాయి. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిరదని అంటున్నారు. నిజానికి ఇదొక్కటే దేశాన్ని, ప్రజలను అగాధంలోకి నెట్టుతోందని ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ధ అబద్ధం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది. బ్యాంకులను సంస్కరించాల్సిన అవసరం ఉంది. రుణాలు పొందేవారిపై వడ్డీల భారం పెరుగుతోంది. జిఎస్టీ వల్ల మరింత భారం పడుతోంది. దీనికితోడు ఇల్లు కొనాలనుకుంటున్న వారిపై రాష్ట్రంలో కూడా పన్నులు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పడుతున్నాయి. వీటికి తోడు స్టీలు, సిమెంట్, లేబర్ ఛార్జీలు, ఇతరత్రా మెటీరియల్ ఛార్జీలు విపరీతంగా పెరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఇవన్నీ సవిరీక్షించాలి. అప్పుడే మధ్యతరగతి వారు సొంతంగా ఇల్లు కొనుక్కోగలరు.

# తెలంగాణలో రహదారుల అభివృద్ధిపై కేంద్రం ఫోకస్

## చేగుంట నుంచి దుబ్బాక మీదుగా రాజన్నసిరిసిల్లకు నేషనల్ హైవేకు ఎంపీ రఘురందన్‌రావు హామీ



**హైదరాబాద్:** తెలంగాణలో రహదారుల అభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫోకస్ పెట్టాయి. ఇప్పటికే అనేక మార్గాల్లో కొత్త రహదారులు మంజూరు చేశారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న పలు జాతీయ రహదారులను కూడా విస్తరిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య అత్యతం రద్దీగా ఉండే హైదరాబాద్-విజయవాడ రహదారిని 4 నుంచి 6 వరుసలుగా విస్తరించేందుకు ప్లాన్ చేస్తున్నారు. త్వరలోనే అందుకు సంబంధించిన పనులు ప్రారంభం కానున్నాయి. మరికొన్ని ప్రాంతాల మధ్య కొత్తగా రహదారులు నిర్మించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని రహదారులు నిర్మిస్తుండగా.. మరికొన్ని రోడ్లను కేంద్రం నిర్మిస్తోంది. తాజాగా తెలంగాణలో మరో నేషనల్ హైవే నిర్మాణంపై కీలక హామీ వచ్చింది. చేగుంట నుంచి దుబ్బాక మీదుగా రాజన్నసిరిసిల్ల వరకు నేషనల్ హైవే నిర్మించాలని ఎప్పట్నుంచో డిమాండ్ ఉంది. ఈ విషయంపై స్థానికులు పలుమార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వినతులు కూడా సమర్పించారు. తాజాగా.. ఆ నేషనల్ హైవేపై మెదక్ ఎంపీ రఘనందన్ రావు కీలక హామీ ఇచ్చారు. జాతీయ రహదారి నిర్మాణం విషయాన్ని కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. స్థానిక ప్రజల ఆంకాంక్షల మేరకు రోడ్డు మంజూరయ్యేలా కృషి చేస్తానని అన్నారు. దుబ్బాక డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో పలువురు ఈ విషయంపై ఎంపీకి వినతిపత్రం అందించారు. చేగుంట -%సిరిసిల్ల మధ్య నేషనల్ హైవే చేపడితే రాష్ట్రంలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన వేములవాడకు ఈజీగా చేరుకోవచ్చునని అన్నారు. వేములవాడ- హైదరాబాద్ మధ్య కూడా దూరం తగ్గుతుందని చెప్పారు. వారి వినతిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ రఘునందన్ రావు ఈ రహదారి అంశాన్ని తప్పకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. నేషనల్ హైవే మంజూరుకు తాను శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి రహదారి నిర్మాణంపై చర్చిస్తానని ఎంపీ రఘునందన్ రావు హామీ ఇచ్చారు. కాగా, ఎంపీ ప్రకటనతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చాలా ఏళ్లుగా ఈ రహదారి నిర్మాణం కోసం పోరాడుతున్నామని చెప్పారు. త్వరితగతిన రహదారి మంజూరైతే.. ఈ ప్రాంతం రూపురేఖలు మారిపోతాయని అంటున్నారు.

# ఏకపక్షంగా కూల్చివేతలు మంచివికావు : దానం నాగేందర్

**హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలో ఫుట్‌పాత్‌లు ఆక్రమించి చిరువ్యాపారులు ఏర్పాటు చేసుకున్న షెడ్లను కూల్చివేతలపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మరోసారి స్పందించారు. కూల్చివేతలపై అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మీడియాతో మాట్లాడిన దానం.. పేద ప్రజల జీవనాధారాన్ని అధికారులు ధ్వంసం చేస్తున్నారని ఫైరయ్యారు. నిజంగా రోడ్లకు ఇబ్బంది ఉన్న చోట్ల కూల్చివేతలు చేపడితే ఎటువంటి నష్టం లేదని అన్నారు. కానీ అధికారులు అడ్డగోలుగా కూల్చివేతలు చేపడుతున్నారన్నారు. ఈ కూల్చివేతల విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. చిరు వ్యాపారులు పొట్టకూటి కోసం షెడ్లు ఏర్పాటు చేసకుంటే వాటిని కూల్చేయటం దుర్మార్గం అన్నారు. వాటిని కూల్చేస్తే వారికి బతుకుదెరువు ఏంటని ప్రశ్నించారు. రేవంత్ సీఎం అయిన తొలినాళ్లలో ఐటీసీ కోహినూర్ వద్ద కుమారి ఆంటీకి కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైందని చెప్పారు. సీఎం రేవంత్ జోక్యం చేసుకొని ఆమె జోలికి వెళ్లొద్దని చెప్పినట్లు గుర్తు చేశారు. కుమారి ఆంటీ లాగే ఇతర వ్యాపారుల జోలికి వెళ్లొద్దని దానం కోరారు. ఒకవేళ పాలసీ కింద కూల్చివేతలు చేపడితే.. ముందు పాతబస్తీలో కూల్చివేతలు చేపట్టాలన్నారు. అలా చేస్తే.. తాను కూడా సహకరిస్తానని అన్నారు. కూల్చివేతలు చేపడితే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందన్నారు. కూల్చివేతల కారణంగా తమకు నిద్రకూడా పట్టడం లేదని దానం వ్యాఖ్యనించారు.

## పేద బిడ్డలకు ఎందుకు లాప్‌ట్యాప్స్ పంపిణీ చేయడం లేదు : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



హైదరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఏడాది గౌలిదొడ్డి (బాయ్స్) గురుకులంలో చదువుతూ ఐఐటీ, ఎన్ఐటీల్లో సీట్లు పొందిన విద్యార్థులకు ల్యాప్‌టాప్స్ అందించేవారని ఇప్పుడు ఎందుకు అందించడం లేదని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. కానీ ఈ ఏడాది మాత్రం ఇప్పటి వరకు విద్యార్థులకు ల్యాప్‌టాప్స్ అందలేదన్నారు. గొప్ప చదువులు చదవాలనుకునే గురుకుల విద్యార్థులు నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే గురుకులాల్లో లాప్‌ట్యాప్స్ అందలేదని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు మెసేజ్ పెట్టడంతో ఈ మేసేజ్‌పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. మీరు హైదరాబాద్ నుండి కరీంనగర్‌కు హెలికాప్టర్‌లో పోయిన ఖర్చుతో ఈ పేద బిడ్డలకు మంచి ల్యాప్‌టాప్స్ పంపిణీ చేయవచ్చు. రూ. 32 వేల ప్లేటు మీల్స్ గురించి నేను మాట్లాడను అని రేవంత్ రెడ్డి సర్కార్‌కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చురకలంటించారు.

## వృద్ధాప్య పెన్షన్లు ఆపడం సరికాదు : హరీశ్‌రావు



హైదరాబాద్:వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్లు ఆపడం సరికాదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. పెన్షన్లలో కోతలు విధించడమంటే.. వారి నోటికాడి బుక్కను లాగేసుకోవడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం నంనూరు గ్రామ పంచాయతీలో కొడుకు ఇంటి పన్ను కట్టలేదని తల్లి వృద్ధాప్య పెన్షన్‌లో కోత విధించిన ఘటనపై హరీశ్‌రావు స్పందించారు. కొడుకు ఇంటి పన్ను కట్టకుంటే, తల్లికి వచ్చే వృద్ధాప్య పింఛన్ ఆపడం అన్యాయం, అమానుషం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు, అధికారుల తీరు కుటుంబ సభ్యుల మధ్య చిచ్చు పెట్టే విధంగా ఉన్నాయి. పింఛన్ డబ్బులను కూడా ఇంటి పన్ను కింద జమ చేసుకుంటే, ఆ వృద్ధుల బతుకు బండి నడిచేది ఎట్ల? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.అధికారంలోకి వస్తే ప్రతి నెలా రూ.4 వేలు పింఛన్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు వచ్చే రూ. 2 వేల పింఛన్‌ను గుంజుకోవడం దుర్మార్గమైన చర్య అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఒక వైపు లబ్ధిదారుల్లో కోత విధిస్తూ, మరో వైపు చేతికందిన పింఛన్‌ను ఇంటి పన్ను బకాయిలో జమ చేయడం శోచనీయం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం నంనూరు గ్రామ పంచాయతీ పరిధిలో 15 మంది వృద్ధులకు వెంటనే పింఛన్లు చెల్లించాలని, ఇంటిపన్ను, ఇతర కారణాలు చెప్పి పింఛన్లు ఆపకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని పేర్కొన్నారు.

## పడిపోతున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్:రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తగ్గి చలితీవ్రత నానాటికి పెరుగుతుండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఉదయం వేళల్లో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు చలికారణంగా గజగజ వణికిపోతున్నారు. గురువారం రాష్ట్రంలోని పలు జిల్లాలో దట్టమైన పొగమంచు కమ్మేయడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పొగమంచు కారణంగా యాదాద్రి, భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని కాల్వపల్లి వాగులో కారు ప్రమాదానికి గురైంది. పొగమంచు రోడ్డును కప్పేయడంతో వాగులోకి కారు దూసుకెళ్లింది. కారులో ఉన్నవారు సురక్షితంగా బయటపడ్డారు. విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు.మేడ్చల్ జిల్లాలోని మేడిపల్లి మండలంలో ఉదయం 9 గంటల వరకు పొగమంచు . హైదరాబాద్ నగరంలో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. పటాన్‌చెరులో 9.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. రాజేంద్రనగర్ 10.5, ఖమ్మంలో 18, రామగుండంలో 12.3 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పెరిగిన చలి, కాలుష్యం వల్ల చిన్నారులు, వృద్ధులు శ్వాస సంబంధిత సమస్యలతో ఆసుపత్రుల పాలవుతున్నారు.

# కొత్తరేషన్‌కార్డులతో 40 లక్షల మందికి లబ్ధి : ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హైదరాబాద్:ప్రస్తుతం తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతోంది. అయితే ఇప్పటికే అప్లై చేసుకున్న వారికి సంబంధించి రేషన్ కార్డు అర్హత కలిగిన వారి జాబితాను ప్రభుత్వం విడుదల చేసింది. అయితే దరఖాస్తు చేసుకున్న జాబితాలో పేరు లేని వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే గ్రామ సభలు నిర్వహిస్తున్న ప్రభుత్వం.. రేషన్ కార్డు జాబితాలో పేరు లేని వారు ఈ గ్రామసభల్లో మరోసారి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు, ప్రభుత్వం సూచిస్తోంది. దీంతో గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే వారి సంఖ్య భారీగా పెరుగుతోంది. అయితే రేషన్ కార్డుల కోసం రాష్ట్రవ్యాప్తంగా అనేక గ్రామ సభల్లో తీవ్ర గందరగోళం, ఆందోళనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం.. 10 ఏళ్ల పాటు రేషన్ కార్డుల జారీపై దృష్టి పెట్టలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రాష్ట్రంలో 40 లక్షల మందికి లబ్ధి చేకూర్చేలా కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తోందని చెప్పారు. కరీంనగర్ జిల్లాలోని నారాయణపూర్, మానకొండూరులో నిర్వహించిన గ్రామసభలకు హాజరైన ఉత్తమ్ కుమార్ రెడ్డి.. రేషన్ దుకాణాల్లో ఇక నుంచి సన్న బియ్యం పంపిణీ చేస్తామని తేల్చి చెప్పారు. అయితే రేషన్ కార్డు రాని వారు అధైర్యప డొద్దని.. అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు రాలేదని ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. పేదలందరికీ రేషన్ కార్డులు ఇస్తామని.. ప్రతిపక్షాలు ఆరోపణలను ఎవరూ పట్టించుకోవద్దని చెప్పారు.ప్రజాపాలన సందర్భంగా వచ్చిన అన్ని దరఖాస్తులను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈనెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన గ్రామసభలు.. ఈనెల 24వ తేదీ వరకు కొనసాగనున్నాయి. అయితే ఇప్పటికే రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నా.. అందులో పేరు లేకపోతే ఈ గ్రామ సభల్లో మళ్లీ అప్లై చేసుకోవాలని ప్రభుత్వం చెప్పడంతో.. ప్రజలు భారీగా దరఖాస్తులు చేసుకుంటున్నారు.

# 29వ తేదీన ఒక్కరోజే 10 కోట్ల మంది రానున్న భక్తులు

## మౌనీ అమావాస్య సందర్భంగా ప్రత్యేకంగా 150 రైళ్లు - ప్రయాగ్‌రాజ్‌కు పోటెత్తుతున్న భక్తజనం



లక్నో :ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా అంగరంగ వైభవంగా జరుగుతోంది. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా కుంభమేళా.. ఈనెల 13వ తేదీన ప్రారంభం అయింది. మహా శివరాత్రి సందర్భంగా వచ్చే నెల 26వ తేదీతో ముగియనుంది. ఇప్పటికే కోట్లాది మంది భక్తులు గంగా, యమునా, సరస్వతి నదుల త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానాలు ఆచరించారు. అయితే ఈ 45 రోజుల మహా కుంభమేళాలో భాగంగా ఈనెల 29వ తేదీన ప్రత్యేక రోజు అని చెబుతున్నారు. మౌనీ అమావాస్య సందర్భంగా మహా కుంభమేళాకు 10 కోట్ల మంది భక్తులు రానున్నట్లు యూపీ ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తోంది. ఇందుకోసం కోట్లాది మంది భక్తులు రానున్న నేపథ్యంలో అన్ని చర్యలు చేపట్టాలని.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక మౌనీ అమావాస్య సందర్భంగా మహా కుంభమేళాకు వచ్చే భక్తుల కోసం 150 ప్రత్యేక రైళ్లు నడిపేందుకు ప్రయాగ్‌రాజ్ రైల్వే డివిజన్ ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రయాగ్‌రాజ్‌లోని 9 స్టేషన్ల నుంచి అన్ని మార్గాల్లో ఈ స్పెషల్ రైళ్లు నడుస్తాయని అధికారులు బుధవారం వెల్లడిరచారు. ప్రయాణికుల సౌలభ్యం కోసం కలర్ కోడ్‌తో రైల్వే టికెట్లు, వసతి ఏర్పాట్లను కూడా సిద్ధం చేయనున్నట్లు వివరించారు.మౌనీ అమావాస్య సందర్భంగా ఇప్పటికే నడుస్తున్న రైళ్లతోపాటు అదనంగా 150 ప్రత్యేక రైళ్లను ఒకేరోజు నడపడం అసాధారణ విషయమని ప్రయాగ్‌రాజ్ రైల్వే డివిజన్ పీఆర్వో అమిత్ మాలవీయ వెల్లడిరచారు. మౌనీ అమావాస్య నాడు 10 కోట్లమందికి పైగా భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేయవచ్చని కుంభమేళా నిర్వాహకులు పేర్కొంటున్నారు. మరోవైపు.. యూపీ కేబినెట్ బుధవారం సమావేశం అయింది. ప్రయాగ్‌రాజ్‌లోని కుంభమేళా జరుగుతున్న ప్రాంతంలోనే సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆధ్వర్యంలో మంత్రులు సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు సీఎం మీడియాకు వెల్లడిరచారు. అనంతరం మంత్రివర్గ సహచరులతో కలిసి యోగి ఆదిత్యనాథ్ త్రివేణి సంగమంలో పుణ్యస్నానం చేశారు. మరోవైపు.. ఇప్పటిదాకా రికార్డు స్థాయిలో 9.25 కోట్ల మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసినట్లు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు.



# గూడు లేని నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**నర్సంపేట, జనవరి 23(నినాదం ):** రాష్ట్రంలో గూడు లేని నిరుపేదలకు ఇళ్ళు నిర్మించి ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాదవరెడ్డి అన్నారు.చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ గురువారం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా విషయంలో ప్రజలు ఆందోళన చెంద వద్దన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం వర్తింప చేస్తామన్నారు.




దేశంలోనే మొదటి సారి రైతు భరోసా పథకంతో భూమి లేని రైతు కూలీలకు ఏడాద అందుతాయాన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్ళు, పథకాల లబ్ది మాదిరి జనవరి 26న మరో 4 పథకాలు ప్రారంభం కానున్నాయన్నారు.ప్రజలు ఎవరు అధైర్యపడవద్దని,అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.ఎలక్షన్లో మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22,000 కోట్లతో చేశామన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని,మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నామన్నారు.గ్యాస్ సిలిండర్లు 500 రూపాయలకే ఇస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గనాయకత్వంలో సోనియా గాంధీ,రాహుల్ గాంధీ ల ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**నర్సంపేట, జనవరి 23(నినాదం ):**నర్సంపేట పట్టణంలో ఘనంగా సుభాస్ జయంతి వేడుకలు గురువారం జరిగాయి.నర్సంపేట పట్టణం 21 డివిజన్ లో 128 వ జయంతి సందర్భంగా సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతు భారత దేశ స్వేచ్ఛ స్వాతంత్ర పోరాటయోధుడు సుభాష్ చంద్రబోస్ అని అన్నారు.భారత స్వాతంత్రం కోసం నేతాజీ చేసిన పోరాటం త్యాగం అసమానమని,ఆజాద్ హింద్ ఫౌజ్ భారత స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్



తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ సొసైటీ చైర్మన్ గుజ్జుల మాధవరెడ్డి,మాజీ సొసైటీ వైస్ చైర్మన్ పాలాయి రవి,21 డివిజన్ కౌన్సిలర్ ములకల వినోద సాంబయ్య, మాజీ సర్పంచ్ నల్లా మనోహర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ అజ్మీరా శంకర్ నాయక్ మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి,మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మసూద్ పాషా,ఆడెపు రమాదేవి,తక్కళ్లపెల్లి రమాదేవి,గద్ద జ్యోతి,వేల్పుల దేశి లక్ష్మి, వజినపెల్లి శారదా వెంకటేశ్వర్లు, 21 డివిజన్ అధ్యక్షుడు రామగోని శ్రీనివాస్,రామగోని సుధాకర్, ఎర్ర జగన్మోహన్ రెడ్డి, మాధవరెడ్డి,పట్టణ యూత్ కార్యదర్శి దేశి సాయికిరణ్ పటేల్,పాలాయి అభినవ్ పటేల్,పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ ఆధ్వర్యంలో.........**

నర్సంపేట పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో సుభాస్ చంద్రబోస్ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, కూనమళ్ళ పృద్వీరాజ్, విజయ్ సింగ్, రవీంద్ర, అచ్చా దయాకర్, కొంకీస విగ్నేష్ గౌడ్, అన్వేష్, నాగేంద్ర బాబు, ప్రవీణ్ చారి, సతీష్ పాల్గొన్నారు.

# పారమితలో విజ్ కిడ్ కాంటెస్ట్ బహుమతుల ప్రధానోత్సవం

**కరీంనగర్, జనవరి 23 (నినాదం న్యూస్ ):** ఇటీవల స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన విజ్ కిడ్ కాంటెస్ట్ అవార్డు బహుమతి ప్రధానోత్సవాన్ని ఈరోజు ఘనంగా నిర్వహించారు. కరీంనగర్, వరంగల్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలలోని వివిధ పాఠశాలల నుండి 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల దాదాపు 1000 కి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రతీ తరగతికి పదిమంది విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు ప్రతీ



తరగతి లో మొదటి బహుమతి 20,000/- , రెండవ బహుమతి 15,000/-, మూడవ బహుమతి 10,000/-, నాల్గవ, అయిదవ బహుమతులుగా ఒక్కొక్కరి కి 5,000/- చొప్పున, 6 నుండి 10 వ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికీ రెండువేల రూపాయల చొప్పున 60 మంది విద్యార్థులకు మొత్తం నగదు పురస్కారం దాదాపు 4 లక్షల రూపాయల ను పాఠశాలల చైర్మన్ డా ఇ.ప్రసాదరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సమగ్ర అభివృద్ధిని , నేర్చుకోవాలనే ఆసక్తిని మరియు ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించడానికి విద్యార్థులలో గణితం, సైన్స్ ప్రతిభను వెలికి తీసే సదుద్దేశంతో ఈ పరీక్ష ను ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు,రశ్మిత, రాకేశ్, వినోద్ రావు, టి.యస్.వి. రమణ,వి.యు.యం ప్రసాద్, హన్మంత రావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల

**జమ్మికుంట, జనవరి23, ( నినాదం న్యూస్ ):** హుజురాబాద్ డివిజన్ లోని జమ్మికుంట మండలంలో వివిధ గ్రామాలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ చౌక ధరల దుకాణముల ను నడుపుటకు గాను రేషన్ డీలర్ల నియామకం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు హుజురాబాద్ డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు జమ్మికుంట తహసిల్దార్ రమేష్ బాబు తెలిపారు. జమ్మికుంట మండలంలోని పెద్దంపల్లి గ్రామంలో బిసి -ఎ, నగురం గ్రామంలో ఓసి మహిళ, అంకుశపూర్ గ్రామంలో బిసి -సి, రిజర్వేషన్లు అర్హత ఆస్తికి గలవారు తమ తమ దరఖాస్తులను విద్యార్హతలు,కులము,ప్రాంతీయ దృవీకరణ పత్రములు గెజిటెడ్ అధికారిచే అటెస్టెడ్ చేయించి జత చేసి తేది 24 జనవరి2025 నుండి తేది: 10 ఫిబ్రవరి.2025 సాయంత్రం 5.00 గంటలలోగా సంబందిత రెవిన్యూ డివిజనల్ అధికారి హుజురాబాద్ గారి కార్యాలయములో దరఖాస్తును రుసుము 250 సహా సమర్పించవలయును....కనీసం10వ తరగతి లేదా అంతకన్నా ఎక్కువ చదివి ఉండాలని వయస్సు 18 సంవత్సరాలు పై బడి 40 సంవత్సరాలలోపు ఉండాలని అన్నారు..

# ప్రొఫెసర్ జేపీ రావుకు నివాళు లర్పించిన ఆదివాసి ప్రజా సంఘాలు



**మంగపేట, జనవరి 23 ( నినాదం న్యూస్ ) :** ఆదివాసుల అభివృద్ధి కొరకు ప్రొఫెసర్ జేపీ రావు ఎనలేని కృషి చేశారని మన్యసీమ పరిరక్షణ సమితి ( డోలిదెబ్బ ) రాష్ట్ర అధ్యక్షులు, ఆదివాసీ ప్రజా సంఘాల మంగపేట మండల కమిటీ సలహాదారు గొప్ప వీరయ్య అన్నారు. జనవరి 22న మృతి చెందిన ప్రొఫెసర్ జేపీ రావు సంతాప సభను మంగపేట మండలం కేంద్రంలోని జైపాల్ సింగ్ ముండా విగ్రహా ప్రతిష్ట ప్రతిపాదిత స్థలంలో ఆదివాసీ ప్రజా సంఘాల ( మన్యసీమ పరిరక్షణ సమితి, తుడుందెబ్బ, ఆదివాసీ సేన ) ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ప్రొఫెసర్ జేపీ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మన్యసీమ పరిరక్షణ సమితి ( డోలిదెబ్బ ) రాష్ట్ర అధ్యక్షులు, ఆదివాసీ ప్రజా సంఘాల మంగపేట మండల కమిటీ సలహాదారు గొప్ప వీరయ్య మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధికి ప్రొఫెసర్ జేపీ రావు నిరంతరం కృషి చేశారని, ఆయన మరణంతో ఆదివాసీలకు పెద్ద దిక్కు కోల్పోయినట్లయిందని అన్నారు. ప్రొఫెసర్ జేపీ రావు ఋణం ఆదివాసీలం తీర్చలేమన్నారు. మంగపేట మండలం 23 రెవిన్యూ గ్రామాలు ట్రైబల్ - నాన్ ట్రైబల్ గ్రామాల కేసులో అడ్వకేట్ జే. రాంచంద్రరావు దగ్గరికి తనతో పాటు కొండ చెంచయ్య, గొప్ప సమ్మారావులను ప్రొపెసర్ జీ పీ రావు, తీసుకువెళ్ళి హై కోర్ట్ లో కేసు గెలువడానికి పూర్తి వివరాలను వివరించారని అన్నారు.ఆదివాసీలకు మంచి మార్గము చూపిన మహనీయుడు ప్రొఫెసర్ జేపీ రావు అని కొనియాడారు .1932 నుండి హైమండార్ఫ్ ప్రొపెసర్ తో ప్రొఫెసర్ జేపీ రావు ఆదివాసీలపై పరిశోధనలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ప్రజా సంఘాల మంగపేట మండల కమిటీ మండల అధ్యక్షులు తాటి నాగరాజు, కొండ చెంచయ్య, జబ్బ రవి, ఆదివాసీ సేన మండల అధ్యక్షులు పోలెబోయిన ఆదినారాయణ, ఆదివాసీ సంఘం నాయకులు నల్లెబోయిన లక్ష్మణ్ రావు, పూనెం రాములు, పూనెం ప్రశాంత్, ఆదివాసీ హక్కుల పోరాట సమితి ( తుడుందెబ్బ ) జిల్లా కార్యదర్శి అన్నెబోయిన సమ్మయ్య, చీమల నాగభూషణం, పొదెం మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత మంత్రి సీతక్క

## -జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సాంబశివరెడ్డి




**మంగపేట, జనవరి 23 ( నినాదం న్యూస్ ) :** ములుగు జిల్లా అభివృద్ధి ప్రదాత రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అని, ప్రజాపాలనతోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని జాతీయ మిర్చి ఫోర్స్ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాశిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఆమని అధ్యక్షతన నిర్వహించిన ఇందిరమ్మ గ్రామ సభలో నాశిరెడ్డి సాంబశివరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో కోట్లాది రూపాయలతో ములుగు జిల్లా అభివృద్ధి పథంలో పనిస్తుందని గుర్తు చేశారు. అన్ని కులాలకు, అన్ని మతాలకు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, అంతేకాకుండా మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు ప్రత్యేక కోటాలో ఇల్లు మంజూరు అవుతాయని తెలిపారు. గ్రామ సభలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అకినేపల్లి మల్లారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ మొయినుద్దీన్ కాంగ్రెస్ నాయకులు ధూళిపాల బాలకృష్ణ, నాసిరెడ్డి నాగిరెడ్డి, లక్కీ వెంకన్న, పాల్గొన్నారు.

# వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్, జనవరి 23(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ లోని పద్మానగర్ లో దాదాపు రూ.14 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ను కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు.కరీంనగర్ లో రూ.14 కోట్లతో నిర్మించిన ఈ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ను ప్రారంభించడం సంతోషంగా ఉంది. నాకు తెలిసి రాష్ట్రంలో ప్రభుత్వ



నిధులతో నిర్మించిన ఇంత మంచి మార్కెట్ ఎక్కడా లేదనుకుంటా. ఈ మార్కెట్ కరీంనగర్ ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. దీంతోపాటు కరీంనగర్ లోని ఇతర వార్డుల్లోనూ ప్రజల సౌకర్యార్థం ఈ మార్కెట్లను నిర్మించి అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. దానివల్ల ప్రజలకు దూరాభారం తగ్గుతుంది. ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంకా సహకరించాలని కోరుతున్నా. అట్లాగే వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ నిధులను చెల్లించాల్సి ఉంది. వాటిని వెంటనే మంజూరు చేయాలని కోరుతున్నా.,అట్లాగే కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కరీంనగర్ లో 24 గంటలపాటు మంచి నీటి సరఫరా కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నరు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ రావు హాజరు కాబోతున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా కరీంనగర్ లోని హౌజింగ్ బోర్డులో నిర్వహించే సభకు ప్రజలంతా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

# గ్రామసభలో గందరగోళం.. లొల్లి లొల్లి

**మంగపేట, జనవరి 23 ( నినాదం న్యూస్ ) :**
రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకం గురించి అర్హులైన లబ్దిదారులను గుర్తించడం కోసం గురువారం మండలంలోని కమలాపురంలో అధికారులు ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభ రసాభాసగా మారింది. పథకాల లబ్దిదారుల జాబితాలో అర్హులైన వారి పేర్లు రాకుండా ధనికులు , భూములు ఉన్న వారు, ఇన్ కం ట్యాక్స్ కట్టేవారు, కార్లు, బంగ్లాలు ఉన్నవారు, ప్రభుత్వ ఉద్యోగుల పేరెంట్స్ ప్రభుత్వ స్కీం లకు ఎలా అర్హులు అవుతారని గ్రామసభకు వచ్చిన అధికారులను జనం నిలదీయడంతో గ్రామ సభలో లొల్లి లొల్లి అయింది. ఫీల్డ్ ఎంక్వైరీ చేయకుండా జాబితాలను తయారు చేయడం సరికాదని ప్రజలు అధికారులపై



మండిపడ్డారు. అర్హులను కాదని అనర్హులకు పథకాలు కేటాయిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. ఇంకా ఎన్నిసార్లు తాము దరఖాస్తు చేసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. జాబితాలో పేర్లు రాని వారు దరఖాస్తు చేసుకోవాలని,లిస్టు పై అధికారులకు పంపించి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామని తహసీల్దార్ తోట రవీందర్ ప్రజలకు నచ్చచెప్పడంతో జనం కొంత శాంతించారు. పోలీసుల జోక్యంతో కొంత అదుపులోకి వచ్చినప్పటికీ ప్రజలు అడుగు తున్న ప్రశ్నలకు అధికారులు తగిన సమాధానం చెప్పలేకపోయారు. చివరికి ప్రజల ఆందోళన మధ్యనే అధికారులు సభను ముగించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తోట రవీందర్, కమలాపురం గ్రామ ప్రత్యేక అధికారి ఆర్.సురేష్, కార్యదర్శి కె.కిషోర్ కుమార్ , ఏఈఓ పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్‌లో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన మేయర్

**కుత్బుల్లాపూర్, జనవరి 23 (నినాదం న్యూస్ ):**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14,12వ డివిజన్ల పరిధిలో నూతనంగా మంజూరైన పలు అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అందులో భాగంగా నిజాంపేట్ మంజీర వాటర్ ట్యాంక్ ఎదురుగా కే ఎఫ్ సి వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లైన్,వెంకటరాయ నగర్ కాలనీ నుండి ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1 వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్,12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 3 లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లైన్,సాయి నాథ్ నగర్ కాలనీ శివాలయం వద్ద బాక్స్ డ్రెయిన్, మరుగుదొడ్లు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను



ప్రారంభించారు. అనంతరం మేయర్ కులను గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి మంజూరు చేసిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు, గుత్తేదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్,రాజేశ్వరి చౌదరీ,ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్,ఎన్ఎంసి పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ టేకుల ప్రవీణ్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు ఇందిరా, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి,కోలన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ వడ్ల నాగేష్ చారి,సీనియర్ నాయకులు వెంగయ్య చౌదరీ,ఆవుల జగన్ యాదవ్,ఆవుల జగదీష్ యాదవ్,ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి,నాగరాజ్ యాదవ్,సుబ్బారెడ్డి,తలారి సాయి ముదిరాజ్,వర్మ,మాజీ ప్రజాప్రతినిధులు, 12,14వ డివిజన్ల సీనియర్ నాయకులు,ఇతర ముఖ్య నాయకులు,ఆయా కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

**కొల్చారం జనవరి 23 (నినాదం న్యూస్):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా శ్రేయస్సుకై ప్రజా పాలన నడిపిస్తూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, ఇందులో భాగంగా అసలైన అర్హుల ఎంపిక ప్రక్రియ కొరకు గ్రామసభలు నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ యువ నేత ప్రవీణ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామపంచాయతీలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి రాధా కిషన్, ఆయా శాఖల అధికారులు హాజరయ్యారు. గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న వారిలో ఎంపికైన వారి జాబితాను ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యువనేత ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ ఎనగండ్ల గ్రామంలో 28 మంది పేదలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు ఎంపికవగా గ్రామస్తులు వారిని అర్హులుగా ఆమోదించారన్నారు. 165 నూతన రేషన్ కార్డులు, 470 ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను ప్రకటించామన్నారు. జాబితాలో పేరు రా నీ వారి నుండి నూతన దరఖాస్తులు స్వీకరించామన్నారు. అర్హుల ఎంపికపై ఉన్న మార్గదర్శకాలలో ప్రజలకు ఉన్న అపోహలను నివృత్తి చేశామన్నారు. సాగు యోగ్యమైన ప్రతి గుంటకు ఎకరాకు ఒక పంటకు 6000 చొప్పున ఏడాదికి 12000 ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రైతు భరోసా పై పలువురు రైతులు అనుమానాలు రేకెత్తించగా కేవలం ఇండ్లు, పార్కులు, పెట్రోల్ బంకులు, ఫంక్షన్ హాల్ లో వంటి నిర్మాణాలు చేపట్టిన భూములకు రైతు భరోసా వర్తించదని. ప్రస్తుతం బీడుగా ఉండి భవిష్యత్తులో వ్యవసాయానికి అనువుగా ఉన్న భూములకు సైతం రైతు భరోసా వర్తిస్తుందని వివరించారు. కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మురళి యాదవ్, నాయకులు రవితేజ, పాల్గొన్నారు.

# నిజం ఎంత? అబద్ధం ఎంత?

**-మూడు లక్షలు ఇచ్చాను...**

**-సామాజిక కార్యకర్త సాబీర్**

**-సాబీర్ ఆరోపణల్లో వాస్తవం లేదు... సిఐ రవి**

**-జమ్మికుంటలో సంచలనంగా మారిన ఆడియో కాల్**

**జమ్మికుంట, జనవరి 23 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవికి 3 లక్షల రూపాయలు లంచంగా ఇచ్చానని సామాజిక కార్యకర్త సాబీర్ అలీ ఒక ఆడియోను మీడియాకు విడుదల చేశారు. సామాజిక కార్యకర్త ముసుగులో బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని తనకు ఎలాంటి డబ్బులు ఇవ్వలేదని పట్టణ సిఐ వరగంటి రవి తెలిపారు.



గురువారం హుజరాబాద్ నియోజక వర్గంలో చర్చనీయాంశంగా మారిన ఆడియో కాల్ ఉదంతం పై పోలీసు ఉన్నతాధికారులు సైతం శాఖ పరమైన విచారణ జరుపుతున్నట్లు తెలిసింది. ఈ విషయంపై విభిన్న వాదనలు నియోజకవర్గంలో వినిపించాయి.

**నేను మూడు లక్షలు ఇచ్చాను సాబీర్ అలీ....**
జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవికి గత డిసెంబర్లో ఒక కేసు విషయమై పోలీస్ స్టేషన్కు వెళ్లి అతని చాంబర్లో ఉన్నటువంటి బాత్రూంలో మూడు లక్షల రూపాయల నగదును బాత్రూంలోని బకెట్లో సీఐ ఆదేశాల మేరకు ఉంచినట్లు సాబీర్ విడుదల చేసిన ఒక ఆడియోలో తెలిపారు. మూడు లక్షల రూపాయలు తీసుకొని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం కరెక్టు కాదని అందుకే సిఐ చేసిన అన్యాయాన్ని బయట ప్రపంచానికి తెలియడం కోసం ఆడియో విడుదల చేశానని దానికి సంబంధించిన వీడియో ఫుటేజ్ కూడా త్వరలోనే అధికారులకు అందజేస్తానని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

**సామాజిక కార్యకర్త ముసుగులో అక్రమాలు.....**
**పట్టణ సీఐ వరగంటి రవి**
సామాజిక కార్యకర్త ముసుగులో మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లికి చెందిన సాబీర్ అలీ తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నాడని గతంలో పోలీస్ స్టేషన్కు వచ్చిన సమయంలో వాష్ రూమ్ కి వెళ్ళాలి అంటే వెళ్ళమని చెప్పగా అతను వెళ్లి వచ్చాడని అతని దగ్గర నుండి ఎలాంటి డబ్బులు నేను తీసుకోలేదని ఆ అవసరం నాకు లేదు అని సిఐ తెలిపారు. గతంలో కూడా అలీ పై జమ్మికుంట పోలీస్ స్టేషన్లో వివిధ కేసులు నమోదు అయ్యాయని సామాజిక కార్యకర్త ముసుగులో బ్లాక్మెయిల్ చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అని సీఐ అన్నారు. గతంలో కూడా పలువురు అధికారులపై ఇలాగే బ్లాక్ మెయిల్ చేస్తే అతనిపై కేసులు పెట్టడం జరిగిందని సీఐ పేర్కొన్నారు. తనపై సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేసిన సాబీర్ అలీపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.

# షేక్ సాబీర్ అలీ ఒక బ్లాక్ మెయిలర్

## -జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి

**జమ్మికుంట, జనవరి 23 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామ నివాసి షేక్ సాబీర్ అలీ ఒక బ్లాక్ మెయిలర్ గా కొనసాగుతున్నాడని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సామాజిక కార్యకర్తనంటూ, హెచ్ఆర్సీలో పనిచేస్తున్నానంటూ ప్రచారం చేసుకుంటూ తిరుగుతున్నాడని, ప్రజలను, ప్రజలతో సంబంధాలున్న నాయకులను, అధికారుల ను, సిబ్బందిని బెదిరింపులకు గురిచేస్తూ ఉంటాడని ఆయన అన్నారు. పంచాయతీలు చేస్తూ జీవితం గడుపుతాడని ఆయన ఆరోపించారు. గతంలో అతనిపై పలు కేసులు నమోదు కావడం జరిగిందన్నారు . ఫిర్యాదు చేయని కేసులో కూడా ఉన్న ట్లు తెలిసిందన్నారు.2023 లో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గా కే సమ్మయ్య పనిచేస్తున్న సమయంలో అతడిని పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేశాడని, అంతేకాకుండా 15000 రూపాయలు ఇవ్వాలని బ్లాక్మెయిల్ చేశాడని తెలిపారు. దీన్ని భరించలేని కమిషనర్ సమ్మయ్య ఫిర్యాదు మేరకు 192/2023 లో 448,290,384, ఆర్ ఎల్ డబ్ల్యు 511 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు కావడం జరిగిందన్నారు. 2023 లో పట్టణంలోని సురక్ష హాస్పిటల్ లో ఒక వ్యక్తి మృతి చెందగా, అక్కడికి వెళ్లి గొడవ చేసాడు. హాస్పిటల్ నిర్వాహకుడు, డాక్టర్ తిరుపతి ని ఒక లక్ష రూపాయలు డిమాండ్ చేశాడని, బాధితుడు ఫిర్యాదు మేరకు 402/2023, 452,290,506,384 ఆర్ డబ్ల్యు 511 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారన్నారు.